# జూన్ ఫ్యూచర్స్ ఆకర్షణీయం

**బంగారం**

జూన్ నెలకు సంబంధించిన బంగారం ఫ్యూచర్స్ కాంట్రాక్టులు ఈనెలలో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ధర కాస్త తగ్గిన ప్రతిసారీ ఈ కాంట్రాక్టు కొనుగోలు చేస్తూ ఉండవచ్చు. ఈనెల రెండో వారం లేదా మూడో వారంలో గరిష్ఠ స్థాయికి, ఆపైన రికార్డు స్థాయికి ఈ కాంట్రాక్టు ధర పెరిగే అవకాశం ఉంది. కానీ రూ.20,430కి దిగువన బలహీనత కనిపిస్తోంది. అందువల్ల ఈ ధర కంటే కింద లాంగ్ పొజిషన్లకు దూరంగా ఉండటం మేలు. ఈ నెలాఖర్లో అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం ఉంది.

కొనుగోలుదార్ల గిరాకీ ఫలితంగా బంగారం జూన్ ఫ్యూచర్స్‌లో మార్చి 8న రూ.21,490 గరిష్ఠ ధర నమోదైంది. కానీ ఈ దశలో లాభాల స్వీకరణతో మళ్లీ రూ. 20,800కు పడిపోయింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ కోలుకుంటున్న సంకేతాలు దీనికి ప్రధాన కారణం. కానీ ప్రపంచ వ్యాప్తంగా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉండటంతో బంగారంపై పెట్టుబడి అనుకూలమనే విషయాన్ని గుర్తెరగాలి. జపాన్‌లో రేడియేషన్ సమస్య, ఐరోపాలో అప్పుల బాధ, మధ్యప్రాచ్యంలో ఆందోళనలు, సిరియాలో కొత్తగా గొడవలు... వీటిని దృష్టిలో పెట్టుకొని రిస్కును తగ్గించుకోవడానికి బంగారంపై మదుపుదార్లు పెట్టుబడులు పెడుతూనే ఉంటారు.

బంగారం ఫ్యూచర్స్‌కు రూ.20,747, రూ.20,428, రూ.20,057 వద్ద గట్టి మద్దతు ఉంది. రూ.21,080 కంటే పైన రూ.21,437, రూ.21,808, రూ.22,127 వద్ద గట్టి నిరోధం ఎదురవుతుంది. కోమెక్స్ బంగారం 1320 డాలర్ల నుంచి 1530 డాలర్ల మధ్య ట్రేడయ్యే అవకాశం ఉంది. 1392.33, 1352.77, 1323.77 డాలర్ల వద్ద మద్దతు ఉంది. కోమెక్స్ బంగారం జూన్ ఫ్యూచర్స్ కాంట్రాక్టు ప్రస్తుతం 1431.60 వద్ద ట్రేడ్ అవుతోంది. దీనికి 1460.73, 1489.57, 1529.13 డాలర్ల వద్ద నిరోధం ఉంది.

## ఏప్రిల్ విశ్లేషణ




**వెండి**

వెండి మే నెల ఫ్యూచర్ కాంట్రాక్టు రూ.56,555 గరిష్ఠ ధరను నమోదు చేసింది. మార్చి ఓపెన్ ధర (రూ.51,047)తో పోల్చినప్పుడు ఇది 10.2 శాతం అధికం. ఇదే జోరు మున్ముందు కొనసాగవచ్చు. కానీ అప్రమత్తంగా ట్రేడ్ చేయాల్సి ఉంటుంది. మే ఫ్యూచర్స్ కాంట్రాక్టు జనవరిలో 7 శాతం, ఫిబ్రవరిలో 15.8 శాతం, మార్చిలో 10.2 శాతం పెరిగిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. మొత్తం మీద 33 శాతం పెరుగుదల నమోదైంది. అందువల్ల ఈ నెలాఖరులో లాభాల స్వీకరణకు అవకాశం ఉంది. మద్దతు స్థాయి రూ.55,014, రూ.54,236, ఆ తర్వాత రూ.53,354 వద్ద కనిపిస్తోంది. రూ.56,881, రూ.57,657, రూ.58,539 వద్ద నిరోధం ఉంది. రూ.58,555 ధరను అధిగమించిన పక్షంలో రూ. 59,300, రూ.62,153 స్థాయి చూడవచ్చు. రూ.53,000 కంటే కిందకు పడిపోతే రూ.52,449, రూ.48,545 వరకూ పతనానికి ఆస్కారం ఉంది. ఈనెల మొదటి వారంలో పడిన ప్రతిసారీ వెండి కాంట్రాక్టు కొనుగోలు చేయడం, రూ.53,600 కంటే దిగువకు లాంగ్ పొజిషన్లు లేకుండా ఉండటం అనుసరించాల్సిన వ్యూహం. కోమెక్స్ వెండి 24 డాలర్ల నుంచి 45 డాలర్ల మధ్య ట్రేడ్ కావచ్చు. నిరోధం 39.50, 41.33, 44.24 డాలర్ల వద్ద ఎదురవుతుంది. ప్రస్తుత ధర 37.67 డాలర్లు కాగా, మద్దతు 34.76, 31.85, 30.02 డాలర్ల వద్ద కనిపిస్తోంది.

(ఆర్ఎల్‌పీ కమొడిటీ అండ్ డెరివేటివ్స్ (ప్రై) లిమిటెడ్)